# అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 17 ఫిబ్రవరి 2025 పేజీలు : 04


# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

**- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త**

మెగా జాబ్ మేళా ద్వారా ఉద్యోగం పొందిన నిరుద్యోగ యువకులు తమ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని జగరాజుపల్లిలో మంగళకర డిగ్రీ కళాశాల నందు ఆదివారం పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల సౌజన్యంతో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. జాబ్ మేళాకు ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ డి.ఎస్.పి విజయ్ కుమార్ పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి మంగళకర కళాశాలల సీఈవో బిందుజ చైర్మన్ సురేష్ ప్రిన్సిపల్ రమేష్ బాబు, జయచంద్రారెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎమెమల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ జాబ్ మేళాకు పుట్టపర్తి నియోజకవర్గంలోని సుమారు 1600 మందికిపైగా నిరుద్యోగ అభ్యర్థులు హాజరయ్యారు సుమారు 60 ప్రముఖ కంపెనీలు టెక్ మహీంద్రా, విప్రో ,అరవిందో ,నోకియా, పేటీఎం ,ఫోన్ పే ,ఎయిర్టెల్ ,ఐసిఐసిఐ ,జిఎంఆర్ ,జిజే సొల్యూషన్స్ ,హీరో కంపెనీతో పాటు ఇతర ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి చదవడం ఎంత ముఖ్యమో జీవితంలో ఉద్యోగం పొందడం కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రతి మనిషి తొలి ఉద్యోగం పొందడం జీవితంలో మధురమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందని అన్నారు. ఎన్నికల ముందు టీడీపీ ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ఐదేళ్లలో సుమారు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు పోతున్నామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో తాను స్వయంగా పుట్టపర్తి నియోజకవర్గ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఏటా మెగా జాబ్ మేళా నిర్వహించి వివిధ కంపెనీల్లో ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు 60 కంపెనీలు ముందుకు వచ్చాయని ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. భవిష్యత్తులో మన ఆంధ్రప్రదేశ్ ఐటి రంగంలోనే కాకుండా ఏఐ రంగంలో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. అలాంటి నమ్మకం కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఉన్నారనే విశ్వాసం రాష్ట్ర ప్రజానీకానికి ఉందన్నారు. వైజాగ్ మరో ఆర్థిక రాజధాని కాకుండా ఐటీ కేంద్రంగా భవిష్యత్ లో నిలుస్తుందని పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్యోగం పొంది తమ కలలను సాకారం చేసుకోవాలని నిరుద్యోగులను కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిని అభినందిస్తూ తాను ఎంతో డైనమిక్ యువ ఎమ్మెల్యే అని ఆమె హయాంలో నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమం ,అభివృద్ధి, కార్యక్రమాలు చేస్తూ ఇలా ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ తో కంపెనీలతో మాట్లాడి వేలాదిమందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయనే నమ్మకం తమకు ఉందన్నారు. ఆర్టీవో సువర్ణ మాట్లాడుతూ, తను సామాన్య కుటుంబం నుంచి ఆర్డిఓ స్థాయికి వచ్చానంటే ప్రధాన కారణం చదివే అన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి మంచి ఉద్యోగాన్ని పొందడం జీవిత ఆశయం అన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఉద్యోగా కల్పించిన 60 కంపెనీల వారి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డి.ఎస్.పి విజయ్ కుమార్ మాట్లాడుతూ, నిరుద్యోగ అభ్యర్థులకు ఉద్యోగము జీవితంలో బంగారు భవిష్యత్తు నిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను సద్వినియం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సామకోటి ఆదినారాయణ , పుట్టపర్తి మండల కన్వీనర్ విజయ్ కుమార్ ,మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ నాయక్, పీవీకే కే కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి ఇంతియాజ్ ,కరీం , పీవీ కేకే కళాశాల ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే**

వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే, మాజీమంత్రి తెదేపా నాయకులు

పుట్టపర్తి మున్సిపల్ పరిధిలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన టీడీపీ మాజీ కౌన్సిలర్ చెన్న కృష్ణమ్మ కుమారుడు సాయి మోహన్, సరిత వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి చీరను బహుకరించారు. అదేవిధంగా పుట్టపర్తి మున్సిపాలిటీలో కూటమి పార్టీ కుటుంబ సభ్యుడు గృహప్రవేశానికి మాజీ మంత్రి హాజరయ్యారు నూతన గృహప్రవేశానికి విచ్చేసిన వారందరినీ మాజీ మంత్రి ఆప్యాయంగా పలకరించారు. నూతన గృహప్రవేశ సందర్భంగా వేద పండితులు అందించిన అక్షింతలను స్వామివారికి సమర్పించి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. పుట్టపర్తి మండలం జగరాజు పల్లి వద్ద శ్రీనివాస గార్డెన్ కెసిఆర్ గ్రాండ్ లో నిర్వహించిన మెగావత్ వారి పెళ్లి సందడి కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు నూతన వధూవరులు వర్షిని వెడ్స్ బాలాజీ నాయక్ ను మాజీ మంత్రి ఎమ్మెల్యే అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సామకూటి ఆదినారాయణ , టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు ,మండల కన్వీనర్ విజయ్ కుమార్ మాజీ జెడ్పిటిసి శ్రీ రామ్ నాయక్, ప్రభుత్వ డాక్టర్ రామస్వామి నాయక్ బిహెచ్ఇఎల్ టిజియం గోపాల్ నాయక్ తో పాటు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాల భాగోతం ధనార్జనే ధ్యేయం

**- గాలివాటంగా విద్యార్థుల సంక్షేమం - బిసి హాస్టళ్ళు పారదర్శకంగా జరిగిదేనాడో?**

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త ప్రతినిధి:**

వెనుకబడిన తరగతుల పిల్లలకు మంచి విద్యాబుద్ధులు చెప్పడంతో పాటు వారికి ఇంత కడుపు నిండా తిండి పెట్టి ఏలోటు రాకుండా చదువు చెప్పించి ఉన్నత శిఖరాలు అందుకునేలా చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ హాస్టళ్ళలో తోడే కొద్ది అక్రమాల భాగోతాలు పుటాలు పుటాలుగా బయట పడుతూనే ఉన్నాయి. ప్రభుత్వం ప్రతి శాఖలో పారదర్శక పాలన అందించాలన్న ధ్యేయంగా ప్రభుత్వం ఎన్నో నిబంధనలు అమలు చేస్తూ నేరుగా అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నది. అయితే సంక్షేమ హాస్టళ్ళ నిర్వహణలో అలాంటి చర్యలు మృగ్యం కావడంతో సంబంధిత అధికారులు, వార్డెన్లు 'ఆడిందే ఆట పాడిందే పాట' అన్న చందంగా తయారౌతున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో ప్రిమెట్రిక్ హాస్టళ్ళు 44, పోస్టు మెట్రిక్ హాస్టళ్ళు 13 మొత్తం 57 బిసి హాస్టళ్ళు ఉన్నాయి. వీటిలో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ప్రిమెట్రిక్ హాస్టళ్ళలో బాలుర హాస్టళ్ళు 37, బాలుర హాస్టళ్ళు 07 ఉన్నాయి. వీటిలో బాలురు 3282 మంది బాలికలు 589 మంది, 13 పోస్టుమెట్రిక్ హాస్టళ్ళలో 7 బాలుర హాస్టళ్ళు, 6 బాలికల హాస్టళ్ళు ఉండగా వాటిలో 554 మంది బాలురు, 457 మంది బాలికలు ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబున్నాయి. ఈ బిసి హాస్టళ్ళలో ధనార్జనే ధ్యేయంగా పిల్లలకు అరకొర వసతులు కల్పిస్తూ బిల్లులు మాత్రం సమృద్ధిగా దండుకుంటూ అధికారులు అక్రమార్జనకు అర్రులు చాస్తూ వివిధ రకాల పన్నాగాలతో వ్యవహరించే తీరు విస్మయం కలిగిస్తోంది. ప్రస్తుతం హాస్టళ్ళ నందు బయో మెట్రిక్ హాజరు లేకపోవడం, విద్యార్థులకు కూడా మ్యాన్యువల్ హాజరునే అమలు పరుస్తుండడంతో వార్డెన్‌లు వారి ఇష్టాను సారం విద్యార్థుల సంఖ్యను ఎక్కువగా చూపించి బిల్లుల దండుకుంటున్నారన్న విమర్శలు సర్వత్ర వ్యక్తమౌతున్నాయి. ముఖ్యంగా హాస్టళ్ళ నందు వంట సామాగ్రి, కాయగూరు, పండ్లు తదితర ప్రధానమైనవి వారే ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తుండడంతో వాటిని నాసిరకమైన సరుకులు కొనుగోలు చేస్తూ ప్రభుత్వ మెనూ ప్రకారం కాకుండా వారి ఇష్టాను సారం వండి విద్యార్థులకు పెడుతూ కావాల్సినంత వెనకేసుకుంటూ దర్జాగ దండుకుంటున్నారని బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకు అద్దం పట్టే విధంగా శనివారం రాత్రి ఓడిసి మండలం మిట్టపల్లి హాస్టల్‌ను సందర్శించిన సందర్భంగా అక్కడ కుళ్ళిన ఒకటి రెండు రకాల కూరగాయలు మాత్రమే ఉండడం, అవికూడా కుళ్ళిపోయి పాడైన స్థితిలో ఉండడం చూస్తే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థమౌతుంది. కంచె చేను మేస్తే కాపేమమి చేయగలడన్న చందంగా చాలా హాస్టళ్ళలో నిర్వహణ లోపం కారణంగా విద్యార్థులకు సరైన వసతులు, తిండి లేకపోవడంతో విద్యాభివృద్ధి కుంటుబడడానికి ప్రధాన కారకులౌతున్నారని తెలుస్తున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి బిసి హాస్టళ్ళలో పారదర్శకతను మెరుగుపరచి విద్యార్థులకు సరైన వసతి సదుపాయలతో పాటు మంచి పౌష్టికాహారం అందించడానికి బిసి హాస్టళ్ళలో సమూల మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇందుకు ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రత్యేక చొర చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రమోషన్ల కోసం హెల్త్ కార్యదర్శుల నిరీక్షణ

- ప్రభుత్వం మారడంతో మూలనపడ్డ అప్పటి ప్రభుత్వ ఉత్తర్వులు
- ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ఉత్తర్వులను అమలు చేయాలంటున్న హెల్త్ కార్యదర్శులు
- రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని వినతి

**గుంతకల్లు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

గుంతకల్లు పట్టణ/గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రామ/వార్డు సచివాలయ హెల్త్ కార్యదర్శులకు ప్రమోషన్ల కోసం నిరీక్షణ తప్పడంలేదు. ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ వైద్యసేవలు అందిస్తున్న హెల్త్ కార్యదర్శులకు ప్రమోషన్లు కల్పించాలని రెండేళ్ల క్రితమే అప్పటి ప్రభుత్వం జిఒ జారీ చేసింది. ప్రభుత్వం మారడంతో ఆ ఉత్తర్వులు మూలనపడ్డాయి. దీంతో అధికారులు కూడా వాటిని అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నట్లు సమాచారం.

2021 డిసెంబర్ 29న ప్రభుత్వం జిఒ నెంబర్ 179ని విడుదల చేసింది. జిఒ ప్రకారం గ్రామ/వార్డు సచివాలయ హెల్త్ కార్యదర్శులకు సబ్ సెంటర్, పిపి యూనిట్, ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2024 అక్టోబర్ 15 నాటికి డిఎస్‌సిలో సాధించిన ర్యాంకు వివరాలను రోస్టర్ ప్రకారం విడుదల చేయాలని, వీటిపై అభ్యంతరాలను అక్టోబర్ 18లోగా స్వీకరించాలని జిల్లా ఆరోగ్యశాఖ అధికారులకు ఆదేశాలు అందాయి. అక్టోబర్ 21లోగా అభ్యంతరాలు తెలియచేసి 22న తుది జాబితా ప్రకటించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. అయితే 2024 అక్టోబర్ 23న జిల్లా అధికారులు డిఎస్‌సిలో సాధించిన ర్యాంకులను విడుదల చేసి వదిలేయడంతో ప్రక్రియ ఆగిపోయింది. ప్రభుత్వాలతో సంబంధం లేకుండా జిల్లా అధికారులు ఆ ఉత్తర్వులను అమలు చేయాలని హెల్త్ కార్యదర్శులు కోరుతున్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఇదిలా వుండగా వైద్యఆరోగ్య కమీషనర్ ప్రత్యేక ఉత్తర్వుల మేరకు ఈ నెల 12న కడప జిల్లాలో మాత్రమే ప్రమోషన్లను కల్పించడం గమనార్హం.

**నోటీసులిచ్చి చేతులు దులుపుకున్నారు..!**

**రైతు సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం..**

**కమిషన్ల కోసం రాప్తాడును శాశ్వత ఎడారిగా మారుస్తారా**

**చరిత్రలో ఎటు చూసినా..రాయల్ ఘన కీర్తే**

**వైసిపికి షాక్ ఇచ్చిన అగళి మండల వైసిపి నాయకులు**

4 >>

# భూకబ్జాలకు పాల్పడితే పిడి యాక్ట్ ప్రయోగిస్తాం

**- జిల్లా ఎస్‌పి జగదీష్ ఆదేశాల మేరకు 8 మందిపై కేసు - అనంతపురం అర్బన్ డిఎస్‌పి శ్రీనివాసరావు**

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

భూ కబ్జాలకు పాల్పడితే పిడి యాక్ట్ ప్రయోగిస్తామని, దౌర్జన్యాలు, కబ్జాలకు పాల్పడితే ఎవర్నీ వదలబోమని అనంతపురం అర్బన్ డిఎస్‌పి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. భూకబ్జాలకు పాల్పడిన 8 మందిపై అనంతపురం త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతపురం లెక్చరర్ కాలనీలో ఓ ప్రైవేటు ల్యాండ్ ప్రహరీగోడ ధ్వంసం చేసి దౌర్జన్యంగా తాత్కాలిక గుడిసెలు వేసి కబ్జాకు పాల్పడిన 8 మందిపై కేసు నమోదైందన్నారు. వీరితో పాటు సదరు కబ్జాకు పాల్పడిన మరి కొందరిపై కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణం సంజీవ నగర్‌కు చెందిన చదల్లా సత్యనారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, పోలు చంద్రరెడ్డి, వేంపల్లి రామమునిరెడ్డి నలుగురు కలిసి

డిఎస్‌పి శ్రీనివాసరావు

లెక్చరర్స్ కాలనీలోని సర్వే నెంబర్ 95/2ఏ లోని 66 సెంట్ల భూమిని 2010లో కంద్యాల జయలక్ష్మి నుండి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తరువాత భూమికి చుట్టూ ప్రహరీగోడ నిర్మించి తమ స్వాధీనంలో వుంచుకున్నారు. అయితే ఫిబ్రవరి 2న కొంత మంది వ్యక్తులు సదరు భూమిలోకి అక్రమంగా ప్రవేశించి ప్రహరీ గోడను ధ్వంసం చేసి తాత్కాలిక గుడిసెలు నిర్మించారు. ఈ విషయం తెలిసిన బాధితులు తమ భూమి వద్దకు వెళ్లగా కొందరు వ్యక్తులు వారిని తిట్టి బెదిరించారని చదల్లా సత్యనారాయణరెడ్డి ఫిర్యాదు మేరకు అనంతపురం మూడవ పట్టణ పోలీసుస్టేషన్‌లో భూకబ్జా సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అక్రమంగా దౌర్జన్యంగా భూకబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవని డిఎస్‌పి హెచ్చరించారు. అవసరమైతే పిడి యాక్టు ప్రయోగిస్తామని ఆయన పేర్కొన్నారు.

# త్రయంబకేశ్వరాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**- ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన త్రయంబకేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు**

**- ఆ పరమేశ్వరుని కృప ఏపి ప్రజలపై ఉండాలని ఆకాంక్ష**

**అనంతపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త బ్యూరో**

దేశంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రయంబకేశ్వర క్షేత్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సందర్శించారు. మహారాష్ట్రలోని నాసిక్ సమీపంలోని త్రయంబకేశ్వర్‌లో ఉన్న ఈ ఆలయం పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటిగా ఉంది. ఈ క్షేత్రాన్ని ఎమ్మెల్యే సునీత తన కుటుంబ సభ్యులతో కలసి సందర్శించారు. అక్కడ శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వెనుక ఉన్న బ్రహ్మగిరి పర్వతం నుంచి ప్రవర్తించే పవిత్ర నది గోదావరి జన్మస్తానాన్ని శనివారం రోజు ఆమె

దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇక్కడ స్వామి వారి దర్శనం తర్వాత ఎంతో మానసిక ప్రశాంతత ఏర్పడిందన్నారు. ఆ పరమశివుని కృప ఏపి ప్రజలపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. జ్యోతిర్లింగాలలో ఒకటైన ఈ క్షేత్రాన్ని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ మన సంస్కృతి, ఆ కాలంలో శిల్పుల నైపుణ్యత వంటివి ఎన్నో కనిపిస్తాయన్నారు.

**త్రయంబకేశ్వరాలయాన్ని సందర్శిస్తున్న ఎమ్మెల్యే సునీత, కుటుంబ సభ్యులు, ← ఇతరులు**

# మాజీ ఎమ్మెల్యే వైవిఆర్‌ను పరామర్శించిన అనంత వెంకటరామిరెడ్డి

వైవిఆర్‌ను పరామర్శించి బయటకు వస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

**గుంతకల్లు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డిని వైకాపా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదివారం రాత్రి పరామర్శించారు. అనారోగ్య రీత్యా గత నాలుగు నెలలుగా వైవిఆర్ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుని మూడు రోజుల క్రితం గుంతకల్లుకు వచ్చారు. ఈ సందర్భంగా వైవిఆర్‌ను అనంత వెంకటరామిరెడ్డి పరామర్శించి ఆయన ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు. అంతకుముందు అనంతకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

# శిథిలావస్థలో బీసీ స్టడీ సర్కిల్..!

గ్రంథాలయం ముందు ఊడిన పైకప్పు పెచ్చులు

- పైపులు లీకు కావడంతో నెమ్మెక్కుతున్న గోడలు
- పైకప్పు నుండి ఊడి కింద పడుతున్న పెచ్చులు
- పనిచేయని మరుగుదొడు, శుభ్రతలేక ఆధ్వాన్నం
- గేటు వద్దనే నిల్వ ఉంటున్న వర్షపు నీరు
- తెలిసినా పట్టించుకోని సంబంధిత ఉన్నతాధికారులు

అధ్వాన్నంగా ఉన్న మరుగుదొడ్లు

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త**

ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి బాగా ఉపయోగపడిన బీసీ స్టడీ సర్కిల్ ప్రస్తుతం శిథిలావస్తుకు చేరుకుంది. ఎక్కడ పడితే అక్కడ పెచ్చులు ఊడి మీదపడుతున్నాయి. పైపులు లీకు కావడంతో గోడలు కూడా చీలుతున్నాయి. మరుగుదొడ్లు పనిచేయకపోవడం, శుభ్రత చేయకపోవడంతో అధ్వాన్నంగా ఉన్నాయి. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ పక్కన ఉన్న బీసీ స్టడీ సర్కిల్ భవనాన్ని 3-12-1996న ప్రారంభించారు. ఇక్కడ బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగ అభ్యర్థులకు వివిధ పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇస్తుంటారు. ఇక్కడ గ్రంథాలయం, సమావేశ మందిరం, అతిథి విశ్రాంతి గది, డైరెక్టర్ ఛాంబర్, సిబ్బంది గదులు ఉన్నాయి. అయితే గత రెండేళ్లుగా పైపులు లీకు అయ్యి నీరు భయటకురావడం, గోడలు నెమ్మెక్కడంతో పైకప్పు నుంచి పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. గ్రంథాలయం గదిలో పేపర్లు, పుస్తకాలు చదవడానికి వచ్చే పాఠకుల ముందే చాలా సార్లు పెచ్చులు ఊడి కింద పడటంతో అక్కడికి వచ్చేవారి సంఖ్య రోజు రోజుకు తగ్గుతూ వస్తుంది. తాజాగా కూడా అక్కడ పెచ్చులు ఊడి కింద పడటంతో గ్రంథాలయాన్ని పక్కన గదిలోకి మార్చడం జరిగింది. అంతే కాకుండా మరుగుదొడ్లకు నీటి సదుపాయం లేకపోవడంతో సిబ్బంది బకెట్లలో నీటిని నింపిపెట్టుతున్నారు. అంతేకాకుండా మరుగుదొడ్లను శుభ్రత చేయకపోవడంతో చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. మరుగుదొడ్లకు సరిగ్గా డోర్లు కూడా లేకపోవడం, అక్కడే పెచ్చులు ఊడి కింద పడుతున్నారు. అంతే కాకుండా వర్షం వచ్చినప్పుడు నీరు భయటకు వెళ్లడానికి కూడా అవకాశం లేకపోవడంతో భయట గేటు వద్ద నిల్వ ఉంటున్నాయి. దీంతో దోమలు రావడం, దుర్వాసన వస్తుంది. అంతే కాకుండా పైకి మెట్లు ఎక్కెటప్పుడు కూడా గోడలు చీలాయి. అంతే కాకుండా డైరెక్టర్, అతిథి గదిలో ఉన్న మరుగుదొడ్లను శభ్రం చేయకపోవడంతో అక్కడ కూడా అధ్వాన్నంగా ఉన్నాయి. దీంతో పోటీ పరీక్షలకు శిక్షణ పొందడానికి వచ్చిన అభ్యర్థులు, గ్రంథాలయానికి వచ్చే పాఠాకులు, అక్కడ పనిచేసే సిబ్బంది కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఇక్కడికి ఇటీవల గత బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, స్టడీ సర్కిల్ జేడీ, జిల్లా కలెక్టర్ పలు సందర్భాల్లో రావడం జరిగింది. అయితే ఇక్కడ మొత్తం పరిశీలించి సమస్యలను గుర్తించి మరుమత్తులు కోసం ప్రతిపాదనలు పంపించాలని డీడీని ఆదేశించారు. కానీ అప్పట్లో ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీర్లతో అంచనాలు తయారు చేయించి తెప్పించుకున్నారు. కానీ ఆ ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించారో లేదో డీడీకే తెలియాలి. అయితే తాజాగా మరొక సారి కూడా ఇంజనీర్లు బీసీ స్టడీ సర్కిల్‌ను పరిశీలించి రూ.33 లక్షలకు ప్రతిపాదనలు తయారు చేసి డైరెక్టర్‌కు అందజేయడంతో గత శనివారమే ప్రభుత్వానికి పంపించినట్లు తెలిసింది. అయితే ప్రభుత్వం నుంచి నిధులు ఎప్పుడు వస్తాయో...పనులు ఎప్పుడు పూర్తి చేస్తారో అన్నది వేచి చూడాల్సిందే.

**రూ.33 లక్షలకు ప్రతిపాదనలు పంపించాము**
**బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ సుమన జయంతి**

బీసీ స్టడీ సర్కిల్‌లో మరుగుదొడ్లు పనిచేయకపోవడం, పెచ్చులు ఊడి కింద పడటం, గోడలు చీలడం, పైపులు లీకు కావడం, గేటు వద్ద వర్షపు నీరు నిల్వ ఉండటం తదితర సమస్యలు ఉన్న మాట వాస్తవమే. బీసీ స్టడీ సర్కిల్‌ను మోడల్‌గా తయారు చేయడానికి మరుమత్తుల చేయడానికి ఇంజనీర్లతో అంచనాలు తయారు చేయించి రూ.33 లక్షలు నిధులు మంజూరు చేయాలనిగత శనివారమే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది. త్వరలోనే నిధులు మంజూరు అవుతాయి. వచ్చిన వెంటనే ఇంజనీర్లు పనులను ప్రారంభిస్తారు.

## ఘనంగా రాయల వారి జయంతి వేడుకలు

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

నివాళి అర్పిస్తున్న చైర్మన్ తదితరులు

ఆంధ్రభోజుడు శ్రీకృష్ణ దేవరాయలు జయంతి వేడుకలు హిందూపురంలో ఆదివారం ఘనంగా జరిగాయి. బలిజ సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న రాయల వారి విగ్రహానికి విశేషాలంకరణ చేశారు. పూల మాలలు వేసి నివాళి అర్పించిన వారిలో మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, ఏపీ ఆగ్రోస్ మాజీ చైర్మన్ నవీన్, ఎమ్మెల్యే కార్యదర్శి బాలాజీ, టిడిపి పార్లమెంట్ మీడియా కోఆర్డి నేటర్ చంద్రమోహన్ యాదవ్, జనసేన అసెంబ్లీ కన్వీనర్ ఆకుల ఉమేష్, నిమ్మకాయల రాము, శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయ మాజీ చైర్మన్ రాయల్ గోపాల్, నెట్టెప్ప, నంజప్ప, ఊరు కౌన్సిలర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు. తదుపరి అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అన్నదానం చేస్తున్న రాము, ఇతరులు

## మూడవసారి ఎక్సైజ్ సిఐగా లక్ష్మీ దుర్గయ్య

హిందూపురం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

సిఐ లక్ష్మీ దుర్గ

హిందూపురం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిఐ గా లక్ష్మీ దుర్గయ్య ముచ్చటగా మూడోసారి బాధ్యతలు చేపట్టారు. గత వైసిపి హయాంలో సెబ్ సీఐగా పనిచేసి బదిలీ అయిన తర్వాత టిడిపి అధికారంలోకి రాగానే మరోసారి ఇక్కడ సీఐగా వచ్చారు. అయితే గత నెలలో ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం హిందూపురం ప్రాంతానికి చెందినవారు రవాణా చేస్తున్నారన్న విషయంలో సరిగా వ్యవహరించలేదని భావించిన ఉన్నతాధికారులు ఆ శాఖ విజయవాడకు అటాచ్ చేస్తూ నెల రోజుల క్రితం బదిలీ చేశారు. అయితే నిజాయితీ అధికారిని బదిలీ చేయడం సరైనది కాదని విమర్శలు రావడంతో స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం ఆశీస్సులతో మరోసారి హిందూపురం సిఐ గా రెండు రోజుల క్రితం నియామక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ క్రమంలో ఆదివారం ఉదయం ఆయన బాధ్యతలు చేపట్టారు. అయితే 99 మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు, కల్లు దుకాణాలు అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన వారివే కావడంతో సిఐ గా డ్యూటీ సక్రమంగా చేయడం లక్ష్మీ దుర్గయ్య కు సవాల్ అని చెప్పవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం తొలుత 20 శాతం కమిషన్ ఇస్తామని చెప్పి ఆ తర్వాత వ్యాపారులను మోసం చేసే రీతిలో కేవలం తొమ్మిదిన్నర శాతం మాత్రమే ఇచ్చింది. మరో నాలుగు శాతం పెంచుతున్నట్లు సీఎం ప్రకటించినప్పటికీ అది అమల్లోకి రాలేదని ఎమ్మార్పీ ధర కంటే అధికంగా విక్రయించడం, బెల్ట్ షాపులు విచ్చల విడిగా నిర్వహించడం జరుగుతోంది.

## బాధితుడికి వేణు రెడ్డి పరామర్శ

హిందూపురం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పరామర్శిస్తున్న వేణు రెడ్డి

పట్టణంలోని కొల్లకుంట లో వైసీపీకి చెందిన వరుణ్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి ఆదివారం పరామర్శించారు. బాధితుడి నివాసానికి వెళ్లి ఆరోగ్య సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఆ పార్టీ అధికార ప్రతినిధి శివశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

రామగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త



కంటిమద్దిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని కుంటిమద్ది గ్రామంలో శ్రీకృష్ణదేవరాయల 555 జయంతిని ఆదివారం బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. శ్రీకృష్ణదేవరాయల చిత్రపటాన్ని ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు, యువకులు పాల్గొని కృష్ణదేవరాయల రాజ్యపరిపాలన గురించి గుర్తుకు చేసుకున్నారు. కృష్ణదేవరాయల పరిపాలనలో కళలు, వ్యవసాయం, సాహిత్యంతోపాటు తెలుగుభాషకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చారన్నారు. కృష్ణదేవరాయల రాజ్య పాలన నలుగురికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

## పురుగుల మందు తాగి నాలుగు గొర్రెలు మృతి

అగళి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మృత్యువాత పడిన గొర్రెలు

మండల పరిధిలోని కరిదాసన పల్లి గొల్లహట్టికి చెందిన రాజు అనే రైతుకు సంబంధించి నాలుగు గొర్రెలు మృత్యువాత పడటంతో లక్ష రూపాయలు నష్ట పోయారు. పంటలో ఉన్న చీడ పురుగుల నివారణకు పురుగుల మందును కలిపి ఉంచగా ఆ మందును గొర్రెలు తాగి మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. రోజు కూలీపని చేసుకుని జీవనం చేయడంతోపాటు గొర్రెలను మేపుకుంటూ కాలం గడిపేవాడు. ఉన్న నాలుగు గొర్రెలు మృత్యువాత పడటంతో లక్ష రూపాయలు నష్టపోయానని, మృతి చెందిన గొర్రెలకు భీమా వర్తింప చేయాలని రైతు కోరుతున్నారు.

## దేవాలయం నిర్మాణానికి విరాళం

గుడిబండ ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

విరాళం అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చిగతుర్పి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి లక్ష్మీనారాయణ, హనుమంతేగౌడ్ 50వేల రూపాయల చొప్పున మొత్తం లక్ష రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగప్ప, భోజరాజు, తిమ్మన్న, ప్రకాష్, పిజె, క్రిష్ణమూర్తి, నింగయ్య, హనుమంతరాయప్ప, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయల జయంతిని మరిచిన కూటమి ప్రభుత్వం

**న- అధికార పీఠం ఎక్కడానికి వారి మద్దతు కీలకం**

**- కూటమి ప్రభుత్వం బలిజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలి**

విలేకరులతో మాట్లాడుతున్న బలిజ సంఘం నాయకులు

సోమందేపల్లి ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

రాయలేలిన రతనాల సీమ, అఖండ భారతావని నీ ఏక తాటిపైకి తెచ్చి ద్రవిడ, కన్నడ తెలుగు, మరాఠీ దేశానందు సువిశాల మహా సామ్రాజ్యాన్ని స్థాపించిన తులువ వంశ మహా సామ్రాజ అధినేత శ్రీ కృష్ణదేవరాయలు జయంతిని రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రకటించకపోవడం కడు శోచనీయమని బలిజ కులస్తులు ముక్తకంఠంతో పేర్కొంటున్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలు శ్రీకృష్ణదేవరాయల జయంతిని జరపకుండా నిర్వీర్య పరచిన, ప్రస్తుత ప్రభుత్వం అయినా అధికారికంగా జరపకపోవడం బలిజల మనసులను గాయ పరుస్తుందని పలువురు బలిజలు పేర్కొంటున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సుమారు 52 నియోజకవర్గాలలో బలిజలు వేసిన ఓట్లతోనే అధికారంలోకి రావడం జరిగిందన్నారు. గతంలో బలిజలకు అనేక రకాల హామీలు ప్రభుత్వాలు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సోమందేపల్లి బలిజ కులస్తులు శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా డిమాండ్ చేశారు. సోమందేపల్లి మండల కేంద్రంలోగతంలో బలిజలకు కేటాయించిన స్థలంలో ఆదివారం శ్రీ సజ్జగంట రంగనాథ స్వామి బలిజ కులస్తుల సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణదేవరాయల వారి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజ సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రస్తుత మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు, హిందూపూర్ ఎంపీ పార్థసారథి ఎన్నికల ముందర బలిజ కులస్తులు మా కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరడం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బలిజలు వారి కోరిక మేరకు కూటమి ప్రభుత్వనికి మద్దతు ఇవ్వడం జరిగింది బలిజ కులస్తుల ఓట్లతో అత్యధిక మెజార్టీతో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. మండల కేంద్రంలో బలిజలకు కేటాయించిన స్థలాన్ని వారికే అధికారికంగా కేటాయిం చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో శ్రీ సజ్జగంట రంగనాథ స్వామి బలిజ కులస్తులు డాక్టర్ సూర్యనారాయణ, పులివెందుల నారాయణస్వామి, టైలర్ గోపాల, గుడిపల్లి చలపతి, మరికొందరు పాల్గొన్నారు.

## జగనన్న గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేద్దాం

**- వైసిపి యువకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించిన చరణ్‌రెడ్డి**

చరణ్‌రెడ్డిని సన్మానిస్తున్న పార్టీ శ్రేణులు

గోరంట్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలోని సాయిబాబా గుడి సమీపంలో గల పోతుల రామకృష్ణారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం గోరంట్ల మండల వ్యాప్తంగా వున్న వైసిపి యువకులతో ఆత్మీయ సమావేశాన్ని మాజీ మంత్రి, శ్రీసత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉషాశ్రీచరణ్ భర్త చరణ్‌రెడ్డి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చరణ్‌రెడ్డి మాట్లాడుతూ మన పార్టీ అధికారంలో లేకపోయినా కూడా ఇంత మంది మన వైసిపిపార్టీ కుటుంబసభ్యులు ఒక చోట కలవడం చాలా సంతోషంగా వుందని మన పార్టీని నమ్ముకుని అనేక ఇబ్బందులకు గురై నష్టపోయిన ప్రతి కార్యకర్తకు ముఖ్యంగా ప్రతి యువకునికి అండగా నేనుంటూ మనమందరం మన ఇండియన్ పొలిటికల్ సూపర్ స్టార్ జననేత జగనన్న గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ఒక సైనికుల్లా పనిచేస్తూ పెనుకొండలో వైసిపి జెండాను ఎగురవేసి మళ్లీ జగనన్నను సిఎం చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వీరనారాయణరెడ్డి, జిల్లా అధికారప్రతినిధి, పట్టణాధ్యక్షులు మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డి, మరెడ్డిపల్లి రాణాప్రతాప్‌సింగ్, అరుణ్‌రెడ్డి, ఓబుల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మైలార లింగేశ్వర స్వామి ధోణీపూజ

ధోణి పూజ దృశ్యం

అమరాపురం ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండల పరిధిలో తమ్మడేపల్లి గ్రామం నందు శ్రీ మైలార లింగేశ్వర స్వామి దేవాలయం నందు ఆదివారం ధోణీపూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైలార లింగేశ్వర స్వామి విగ్రహానికి అభిషేకం, అర్చనలతో పాటు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గొరవయ్యల చేత నృత్య ప్రదర్శన ద్వారా దేవాలయ ప్రాంగణంలో స్వామివారికి ప్రీతిపాత్రమైన ప్రసాదంతో ధోణీపూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాసి కురువ మరియు మాదారి కురువ సోదర సోదరీమణులతో పాటు తమ్మడేపల్లి గ్రామ ప్రజలు స్వామి వారి ఉత్సవాల్లో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు కురువ సోదరులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు దేవాలయ అర్చకులు గంగాధర్, దేవాలయ యజమాని నటరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాన్ని అందజేశారు.

## టిఎంసి పై సస్పెన్షన్ వేటు...!

**- విచారణ అనంతరం చర్యలు తీసుకున్న ఉన్నతాధికారులు...!**

గతంలో "వార్త" లో ప్రచురితమైన కథనం

వార్త ప్రభావం

ధర్మవరం,ఫిబ్రవరి16,ప్రభాతవార్త

ధర్మవరం మున్సిపాలిటీలోని మెప్మా విభాగంలో టీఎంసీ గా పనిచేస్తున్న బండి వెంకటేశులు నకిలీ మహిళ సభ్యుల సంఘాలకు తన సంతకాలు చేసి స్వయంగా బ్యాంకుకు వెళ్లి రుణాలు ఇప్పించిన సమాచారం వార్త బృందం పరిశీలనలో వెలుగు చూడడంతో గత సంవత్సరం డిసెంబరు 4వ తారీఖున ధర్మవరం మెప్మాలో అవినీతి మాయజాలం అనే కథనంతో పాటు బ్యాంకులని బురిడీ పుట్టించిన మెప్మా ఉద్యోగి అనే కథనాలు ప్రచురితం అవడంతో ఎట్టకేలకు ఉన్నతాధికారులు విచారణ చేపట్టడమే కాకుండా దీర్ఘకాలిక విచారణ అనంతరం మెప్మా ఉద్యోగి టిఎంసి గా పనిచేస్తున్న బండి వెంకటేష్ ను అందుకు బాధ్యుడిగా గుర్తించి విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఉన్నతాధికారులు తెలిపారు.

## కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి పూజలు నిర్వహిస్తున్నారు

**- అధికారులు న్యాయం చేయాలి**

విలేకరులతో మాట్లాడుతున్న పూజారులు

పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

బుక్కపట్నం మండలంలోని చెన్నరాయుని స్వామి ఆలయం అర్చకత్వం విషయంలో కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి పూజలు నిర్వహిస్తున్నారని తంగేమ్ వంశీయులు ఆంజనేయులు, ఆదినారాయణ, నాగభూషణ, కిష్టప్ప తదితరులు వాపోయారు. ఆదివారం వారు పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ చెన్నరాయుని స్వామి అర్చకత్వం విషయంలో తంగేమ్ చిల్లా కుటుంబ సభ్యులకు కోర్టు మరియు దేవాదాయ శాఖ జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఒక్కొక్క ఏడాది ఒక్కొక్క వంశీయులు అర్చకత్వం నిర్వహించుకోవాలని పేర్కొందన్నారు. గత ఏడాది జులై 1 నుంచి ఈ ఏడాది జూన్ 30వ తేదీ వరకు తంగెం వంశీయులు అర్చకత్వం నిర్వహించుకోవాలని ఆదేశాలు జారీ చేయగా, శనివారం జరిగిన తడక మహోత్సవ కార్యక్రమాన్ని తంగెం వంశీయులు నిర్వహిస్తున్నట్టు పత్రికలకు ప్రకటనలు ఇచ్చి ఆ ప్రాంతానికి మా వంశస్తులను రానీయకుండా చిల్లా వంశీయులు మాదప్ప, చెంద్రాయుడు, ముద్దప్ప, చిట్టప్ప, కళ్యాణ్ తదితరులు పూజలు నిర్వహించారని, కోర్టు దేవాదాయ శాఖ ఉత్తర్వులను పక్కన పెట్టి చిల్లా వంశీయులు పూజలు కొనసాగిస్తున్నారన్నారు. ఏడాదికి ఒక వంశం అర్చకత్వం నిర్వహించాలని ఆదేశాలు ఉండగా, ఆ ఆదేశాలను తాము క్రమం తప్పకుండా పాటిస్తున్నామని, ప్రస్తుతం తమ వంశీయులు పూజలు నిర్వహించాల్సి ఉండగా చల్లా వంశీయులు దౌర్జన్యంగా అర్చకత్వం నిర్వహిస్తున్నారని, ఈ విషయాన్ని బుక్కపట్నం పోలీసులకు తెలియవరచగా వారు సైతం స్పందించలేదని పూజారి ఆంజనేయులు పేర్కొన్నారు. కోర్టు మరియు దేవాదాయ శాఖ ఉత్తర్వులను అమలు చేయాలని తాము కోరుతున్నామన్నారు. ఈ విషయంపై సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తామని అర్చకుడు ఆంజనేయులు పేర్కొన్నారు.

## అనవసరంగా ఘర్షణల జోలికి వెళ్ళవద్దు

మారుతి నగర్ కాలనీ వాసులకు అవగాహన కల్పిస్తున్న సిఐ,ఎస్ఐలు

బత్తలపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఆవేశాలకు పోయి, విచక్షణ మరిచి అనవసరంగా ఘర్షణల జోలికి వెళ్లవద్దని ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్,ఎస్ఐ సోమశేఖర్లు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని మారుతినగర్ లో జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు ధర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్ పర్యవేక్షణలో అనుమానిత ఇళ్లల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమంగా మద్యం అమ్మే నివాసాలు, అనుమాన స్పద ఇళ్లల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుంటా మన్నారు. అనంతరం పలు వాహనాలు తనిఖీ చేస్తూ ఎటువంటి రికార్డులు లేని పదకొండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. రోడ్ సేఫ్టీ,బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ తదితర వాటిపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఘర్షణ పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సిఐ ప్రభాకర్, ఎస్ఐ సోమశేఖర్ సూచించారు. కార్యక్రమంలో బత్తలపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

బత్తలపల్లి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

అర్హులైన పేదలకు గ్రామాలలో మూడు సెంట్ల స్థలంతో పాటుపక్కా గృహాలు ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని గంటాపురం గ్రామంలో సీపీఐ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమైక్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం,చేతి వృత్తుదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింకా చలపతి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు పంపిణీ చేయాలన్నారు. ఇంటి స్థలం తో పాటు రూ,ఐదు లక్షల వ్యయంతో గృహ నిర్మాణాలు చేపట్టాలన్నారు. అనంతరం సమావేశంలో గంటాపురం గ్రామం నుండి వందమంది పైగా వ్యక్తిగత అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామకృష్ణయ్య, సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి, అధ్యక్షులు, నాగభూషణ,చిన్నపెద్దన్న, మహిళ సమైక్య సాకేసాలమ్మ, నారాయణమ్మ,గంగా, శీన, సత్తెప్ప,సత్యమయ్య, రాందాస్ పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన బిజెపి రాష్ట్ర కార్యదర్శి

లేపాక్షి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

బాలకృష్ణయాదవ్‌ను సత్కరిస్తున్న దృశ్యం

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయాన్ని ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యదర్శి, సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ బాలకృష్ణ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శాసనాలు, ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తిగా వున్న కళ్యాణమండపం, లతా మండపం, నాట్యమండపం లోని శిల్పాలు, తైలవర్ణ చిత్రాలు, వేలాడే స్తంభం చరిత్రను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దుర్గాదేవి వీరభద్రస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్‌కుమార్ ఆలయ అతిథి మర్యాదలతో ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఏ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణ విజయభేరి సభను విజయవంతం చేయండి

రామగిరి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఈ నెల 18న నాయీబ్రాహ్మణుల విజయభేరి సభను విజయవంతం చేయాలని నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజినేయులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మండలంలోని నాయీబ్రాహ్మణులందరూ ఈ కార్యక్రమానికి తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సభ ఈ నెల 18న గోరంట్లలో నాయీబ్రాహ్మణ కమ్యునిటీ భవనంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి సవిత, ఎంపి పార్థసారధితోపాటు పలువురు ముఖ్య నాయకులు కూడా హాజరవుతారని ఆయన తెలిపారు.

## సైబర్ నేరగాళ్ళతో జాగ్రత్త

**ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విస్తృత ప్రచారం: ఎస్పై ఈశ్వరయ్య**

సైబర్ నేరగాళ్లపై అవగాహన కార్యక్రమంలో ఎస్పై ఈశ్వరయ్య మరియు సిబ్బంది

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

జిల్లా సూపర్ డెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) జగదీష్ ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు ఆదివారం మండల పరిధిలోని రంగచేడు, బేలోడు, జె.వెంకటంపల్లి. కలుగోడు ఆయా గ్రామాలల ప్రతి వీధి వీధి న ఆటోలో విస్తృతంగా సైబర్ నేరాలపై డిజిటల్ అరెస్టు ఫేక్ లోన్ యాప్, ఇన్వెసెట్మంట్ ఫ్రాడ్ కొరియర్ ఫేక్ ఫ్రాడ్ స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ తదితర సైబర్ నేరగాళ్లు పై ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా ఎస్పై ఈశ్వరయ్య మాట్లాడుతూ సోషల్ మీడియాలో సైబర్ నేరగాళ్లు విస్తృతంగా లింకు పంపించి అమాయకుల ప్రజల సొమ్మును ఖతాం చేస్తున్నారు. +61,+71, +51 లాంటి ఇతర దేశాల నెంబర్ నుంచి ఫోన్లు వచ్చినప్పుడు జాగ్రత్త పడాలి డిజిటల్ అరెస్టు అని ఎవరైనా బెదిరించిన సైబర్ క్రైమ్ కు సమాచారం ఇవ్వాలని లోన్ యాప్స్ ఫ్రాడ్ యాప్స్ తదితర ప్రతి ఒక్కరూ సైబర్ నేరగాళ్లు పై అవగాహన పెంచుకోవాలి అపోహలు వీడాలి ఎలాంటి అనుమానిత ఫోన్లు వచ్చిన 100,108,181,1930 సైబర్ క్రైమ్ అత్యవసర ఫోలీస్ నెంబరులను సంప్రదించండి. పరిచయస్తులు లాగా వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగామ్ లాంటి ప్లాట్‌ఫాం యాప్‌లో ఆపదలో ఉన్న సహాయం కోసం అడుగుతుంటారన్నారు. ప్రతిఒక్కరు సైబర్ నేరగాళ్లపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పై ఈశ్వరయ్య, హెడ్ కానిస్టేబుల్ ఆంజినేయులుతో పాటు కానిస్టేబుల్ మధుబాబు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ ధర్నాను జయప్రదం చేయండి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ధర్మవరం,ఫిబ్రవరి16,ప్రభాతవార్త

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రేపు జరగబోయే అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ సమస్యల పరిష్కారానికి ఆదివారం సిఐటియు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగ్గింది. ఈ సందర్భంగా ఎస్ హెచ్ భాష, సిఐటియు సీనియర్ నాయకులు, జెవి రమణ సిఐటియు మండల కన్వీనర్, టీ అయ్యుబుఖాన్, ఎల్. ఆదినారాయణ కో కన్వీనర్స్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, చనిపోయిన కార్మికులకు మట్టి ఖర్చులు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, పెన్షన్స్ సౌకర్యాన్ని వర్తింపజేయాలని, మినీ వర్కర్లు మెయిన్ వర్కర్లుగా ప్రమోషన్స్ ఇవ్వాలని, అర్హులైన హెల్పర్స్ కు వర్కర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని మొదలగు ప్రధానమైన డిమాండ్ల పరిష్కారానికి రేపు జరగబోయే సిడిపిఓ ఆఫీస్ వద్ద ధర్నాకు అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయాలని నాయకులు పిలుపునివ్వడం జరిగినది.

## మండలపల్లిలో ఉచిత వైద్యశిబిరం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

గోరంట్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండలంలోని మందలపల్లి పంచాయతీ కేంద్రంలోని సచివాలయం వద్ద ఆదివారం పూర్వ విద్యార్థులతో పాటు సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమ, డాక్టర్ ప్రజ్వల్, డాక్టర్ రామ, డాక్టర్ వాసవిల పర్యవేక్షణలో నిర్వహించిన వైద్యశిబిరంలో 203 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. వీరిలో 75 మందికి దంతపరీక్షలు, 78 మందికి జనరల్ పరీక్షలు, 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. మెరుగైన వైద్యం అవసరమైన వారిని శ్రీసత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు ప్రమీల ముసలిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి జయపాల్‌రెడ్డి, వైద్యశిబిరం జోనల్ కో ఆర్డినేటర్ సిఆర్ రావు, గోరంట్ల మండల సేవాదళ్ ఇన్‌చార్జ్ భాస్కర్‌రెడ్డి, మందలపల్లి భజన మండలి కన్వీనర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన హనుమంతరాయుని స్వామి తిరునాళ్ల ఉత్సవ వేడుకలు

03ATP16_03ATP16.qxd 16-02-2025 PM 11:37 Page 1



# కళ్ళ పట్ల నిర్లక్ష్యం వద్దు

## - డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు - ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి విశేష స్పందన

వృద్ధురాలి కళ్ళను పరీక్షిస్తున్న డాక్టర్ నేహ

ఉచిత కంటి మెగా వైద్యశిభిరానికి హాజరైనా వారికి అన్నదానం చేస్తున్న దృశ్యం

పామిడి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

కళ్ళ పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రతిఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలని లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు పిలుపునిచ్చారు. పట్టణ ంలోని శ్రీ వాసవి కళ్యాణ మండపం నందు ఆదివారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్య ంలో బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ స్థంస్థ వారు ఉచిత కంటి మెగా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు మాట్లాడుతూ కంటిచూపు బాగుండటం ద్వారానే ఎవరి పనులు వారే చేసుకోగలరని తెలిపారు. లయన్స్ క్లబ్ ద్వార అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ప్రతిఒక్కరూ సేవా దృక్ప దాన్ని అలవర్చుకుని లయన్స్‌క్లబ్‌లో బాగస్వాములు కావాలని సూచించారు. బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి కంటి వైద్యనిపుణురాలు డాక్టర్ నేహ మాట్లాడుతూ సృష్టిలో అనేక అద్భుతాలు ఉన్నాయని వాటన్నిం టినీ చూసి తరలించటంలో కళ్ళు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలియజేశారు. బ్యాక్టీరియ, వైరస్, ఫంగస్, సూక్ష్మక్రిముల నుండి కళ్ళను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనావు ందన్నారు. అనంతరం డాక్టర్ నేహ కంటిచూపు మందగించిన 250 మందిని పరీక్షించి 68 మందిని ఆపరే షన్లకు రెఫర్ చేశారు. కంటి పరీక్షిలను చేయించుకోవటానికి వచ్చిన ప్రజలతో శ్రీ వాసవి కళ్యాణ మండపం కిటకిట లాడగా ఉచిత కంటి మెగా వైద్య శిభిరానికి విశేష స్పందన లభించింది. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రఘువీర్‌రావు కంటి పరీక్షలను చేయించుకోవటానికి వచ్చిన ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జి ల్లా చైర్‌పర్సన్స్ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ శాంతిప్రియ, పామిడి ఉపాధ్య క్షులు పట్రా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జయరాం. ఆర్గనైజింగ్ సెక్రెటరీ రోషన్ జమీర్, డైరెక్టర్లు డాక్టర్ గంగశేఖర్ ప్రసాద్, బెంగుళూరు శంకరకంటి ఆసుపత్రి ఆర్గనైజర్ శివకుమార్. లక్ష్మి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 6 న ఛలో విజయవాడ జయప్రదం చేయండి

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఫిబ్రవరి 17 నుండి దశలవారి ఆందోళనలు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అనంతపురం, ఫిబ్రవరి 16, ప్రభాతవార్త

మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల వేతనాల చెల్లింపు,పనుల అప్పగింత, నిర్వహణ, సాంఘిక భద్రత మున్సిపల్ శాఖకే పూర్తి బాధ్యతలు ఉండాలి, ప్రైవేట్ కంపెనీలకు/ఏజన్సీలకు అప్పజెప్పొద్దని తిశి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు, ఈ రోజు తిగిగీది జిల్లా కార్యాలయంలో తిశి మున్సిపల్ వర్కర్స్ యూనియన్(తిగిగీది) ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు అవుతున్నా ఇంతవరకు మున్సిపల్ కార్మికుల సమస్యలు ఒక్కటి కూడా పరిష్కరించలేదన్నారు, మున్సిపల్ కార్మికుల నిర్వహణ ప్రైవేటు కంపెనీలకు/ఏజెన్సీలకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆలోచనను విరమించుకోవాలన్నారు,వేతనాలు ఇవ్వడం నిర్వహణ పూర్తిగా మున్సిపల్ శాఖ తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెరగక చాలా నష్టపోయారని వేతనాలు పెంపుకై గత సమ్మె నాటి ప్రభుత్వంతో అంగీకారమైన అగ్రిమెంట్ మేరకు వేతనాలు పెంచాలన్నారు, నగరాల్లో, పట్టణాల్లో జనాభా పెరిగిందని కార్మికుల సంఖ్య గత 15 సంవత్సరాల నుండి అలానే ఉందన్నారు,కావున జనాభా ప్రాతిపదికన కార్మికులను పెంచాలన్నారు, ఇంజనీరింగ్ ఒప్పంద సిబ్బందికి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు,గత 15 సంవత్సరాలుగా స్కూల్ స్వీపర్లు వాచ్మెన్ల వేతనాలు పెంచలేదని సత్వరం వీరికి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు, ఏడాదికాలంగా పెండింగ్లో ఉన్న మరణించిన లేదా రిటైర్మెంట్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పనులు కల్పించాలన్నా రు,అవు ట్సోర్సింగ్ పారిశుధ్య, ఇంజ నీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు, పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవ త్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్స్ ఎన్కాష్మెంట్ మరియు మూ డీఏలు సత్వరం విడుదల చేయాలన్నారు, రెగ్యులర్ ఉద్యోగ,కార్మికుల వలె ఔట్సోర్సింగ్ ఉద్యోగ,కార్మికుల రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్స రాలకు పెంచాలని ఫిబ్రవరి 17న స్థానిక కమిషనర్లకు వినతి పత్రాలు అందజే యుట,ఫిబ్రవరి 19న ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేయుట, ఫిబ్రవరి 21న మస్తర్ల వద్ద నిరసన తెలియజేసి, ఫిబ్రవరి 24న మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిం చి,ఫిబ్రవరి 28న రౌండ్ టేబుల్ సమాఎశాలు, మార్చి 3న కలెక్టోంట్ ఎదుట ఆందోళనలు, మార్చి 6న ఛలో విజయవాడ కార్యక్రమాలు నిర్వహిస్తామని కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో తిశి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిరంజీవి,జిల్లా కోశాధికారి వేణుగోపాల్,జిల్లా సమితి సభ్యులు ప్రసాద్, నాయకులు సాగర్,ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికే ప్రజలు పట్టం కట్టి 4 సంవత్సరాలు పూర్తి

సావిత్రి శ్రీనివాసులు

శోభవరప్రసాద్‌రెడ్డి

అంజినేయులు యాదవ

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

రాష్ట్రాడు నియోజకవర్గం అనంత రూరల్ మండలంలో 2021 ఫిబ్రవరిలో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభిమానులు తమ సతా చాటి, అనంత రూరల్ మండలంలోని 24 గ్రామ పంచాయితీలకు ఎన్నికలు జరిగి అందులో 20 స్థానాల్లో వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులు, 01 స్థానంలో ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపు,టిడిపి 03 స్థానాలలో విజయం సాధించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరం లోకి అడుగు పెట్టడం జరుగుతుంది. 2021 ఫిబ్రవరిలో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో కట్టకిందపల్లిలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి బోనగిరి శోభవరప్ర సాద్‌రెడ్డి 316 ఓట్లతో గెలుపు. సోమలదొడ్డిలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి వై.లింగేశ్వరి 348 ఓట్లతో గెలుపు. కాటిగాని కాల్వలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సా ర్‌సీపీ బలపరిచిన అభ్యర్థి ఎస్.శారద 151ఓట్లతో గెలుపు.కామా రుపల్లిలో టిడిపి అభ్యర్థిపై వైఎ స్సాంసీపీ బలపరిచిన అభ్యర్థి లక్ష్మికళ 316 ఓట్లతో గెలుపు. కురుకుంటలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి ఎం.లక్ష్మి దేవి 1031 ఓట్లతో గెలుపు.రాచానపల్లిలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి అంజినేయులు 1100 ఓట్లతో గెలుపు. కొడిమిలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి సుబ్బిరెడ్డి 368 ఓట్లతో గెలుపు. కందుకూరులో టిడిపి అభ్యర్థిపై వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి ప్రశాంత్ కుమార్ 199 ఓట్లతో గెలుపు. కక్కలపల్లిలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సార్‌సీపీ బలప రిచిన అభ్యర్థి క్రిష్టయ్య టిడిపి అభ్యర్థిపై వైఎస్సార్‌సీ 399 ఓట్లతో గెలుపు. ఉప్పరపల్లిలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సా ర్‌సీపీ బలపరిచిన అభ్యర్థి సావిత్రి 99 ఓట్లతో గెలుపు.కక్కలపల్లి కాలనీలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సార్‌సీ పీ బల పరిచిన అభ్యర్థి తేజస్విని 2849 ఓట్లతో గెలుపు. అక్కంపల్లిలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సార్ సీపీ బల పరిచిన అభ్యర్థి ఎం.పుష్పావతి 737 ఓట్లతో గెలుపు. ఆకుతోటపల్లిలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సా ర్‌సీపీ బలపరిచిన అభ్యర్థి గురుప్రసాద్ 552 ఓట్లతో గెలుపు. పూలకుంటలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి కాట్టప్ప గారి క్రిష్ణారెడ్డి 119 ఓట్లతో గెలుపు. ఇటుకలపల్లిలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థి భాస్కర్‌రెడ్డి 737 ఓట్లతో గెలుపు.చియ్యేడులో టిడిపి అభ్యర్థిపై వైఎస్సా ర్‌సీపీ బలపరిచిన అభ్యర్థి గంగాధర్‌రెడ్డి 300 ఓట్లతో గెలుపు.మన్నీలలో టిడిపి అభ్యర్థిపై వైఎస్సార్‌సీ పీ బలపరిచిన అభ్యర్థి లోక్ నాథ్ 359 ఓట్లతో గెలుపు. తాటిచెర్లలో ఇండిపెండెంట్ అభ్యర్థి అమర్‌నాథ్‌రెడ్డి 48 ఓట్లతో గెలుపు. ఆలమూరులో టిడిపి అభ్యర్థి 125 ఓట్లతో గెలుపు. నరసనయ కుంటలో టిడిపి అభ్యర్థి 163 ఓట్లతో గెలుపు. చిన్నంపల్లిలో టిడిపి అభ్యర్థి 133 ఓట్లతో విజయం సాధించి నేటికి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరంలోకి అడుగు పెట్టడడం జరుగుతుంది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి

శింగనమల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మాజీ ఎంపిటిసి చక్రపాణిరెడ్డి కుమారుడు వివాహ వేడుకల్లో ఆదివారం జిల్లా కేంద్రంలోని ద్వారకా చలమారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు తరిమెల వంశీగోకుళ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధువరులను ఆ యన ఆశీర్వదించారు. ఆయనతోపాటు మధురెడ్డి, ఆదిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రామకృష్ణరెడ్డి, గోపి యాదవ్, నల్లప్ప, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న రమేష్‌రెడ్డి

వధూవరులను ఆశీర్వదిస్తున్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పద్మావతి కళ్యాణమండపం, టిటిడి కళ్యాణ మండపం, ఆర్‌వి స్వామి కళ్యాణమండపం, బొజ్జయ్య ఫంక్షన్‌హాల్, ఆంధ్ర నాంచారమ్మ కళ్యాణ మండపం, శ్రీకృష్ణదేవరాయల కళ్యాణమం డపం, ఆర్‌ఎస్ కొండాపురం మండలం సుగుమంచిపల్లి, తాళ్లప్రొద్దుటూరు గ్రామాల్లో ఆదివారం జరిగిన పలు వివాహ వేడుకలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## ఐచర్ ఢీ కొని వ్యక్తి మృతి

తప్పెట లక్ష్మినారాయణ

శింగనమల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండల పరిధిలోని నిదనవాడ గ్రామానికి చెందిన తప్పెట లక్ష్మినారా యణ(40) ఆదివారం తెల్లవారుజామున ఆటోలో ఎనుములు తీసుకుని అనంతపురం వెళ్తుండగా గార్లదిన్నె మండలం, కనంపల్లి రామదాసుపేట మండలం మధ్యలో ఐచర్ ఢీ కొనడంతో తప్పెట లక్ష్మినారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు, ఇద్దరు కూ తుర్లు, కొడుకు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో గ్రామంలో విషాధ ఛాయలు నెలకొన్నాయి. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని నిదన వాడ గ్రామస్తులు కోరారు.

## అమడగూరు బస్టాండ్‌లో స్థల వివాదం

పాపు ముందు మెటికలు పగులగొట్టిన దృశ్యం

గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటనారాయణ

అమడగూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో అతి పురాతన నాగులకట్ట దేవాలయంతో పాటు గ్రామానికి చెందిన గడి లక్ష్మినారాయణకు చెందిన ఇంటి నిర్మాణంపై వివాదం చోటు చేసుకుంది. గత శుక్రవారం రాత్రి లక్ష్మినారాయణ తన షాపుకు నాగులకట్ట దేవాలయం ప్రహరీగోడ అడ్డు వస్తోందని ఆయనతో పాటు పలువురు ప్రహరీని తొలగించారు. ఆదివారం స్థానిక సర్పంచు షబ్బీర్‌తో పాటు మరికొందరు లక్ష్మినారాయణకు చెందిన ప్రహరీగోడతో పాటు షాపులకు వున్న మెటికలను ధ్వంసం చేశారు. దీంతో లక్ష్మినారాయణ స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వెంకట నారాయణ సంఘటనా స్థలానికి చేరుకుని ఈ విషయంపై ఇరువురితో పాటు గ్రామస్తులను విచారించారు. ఎస్ఐ వెంకటనారాయణ మాట్లాడుతూ ఏమైనా సమస్యలు వుంటే సంబంధిత అధికారులకు తెలియచేయాలని, ఇలా ఏకపక్షంగా మీరు ఆస్తులను ధ్వంసం చేయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. బస్టాండ్ కూడలికి ఇరువైపులా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొన్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అక్రమంగా నిర్మించుకున్న వారికి త్వరలోనే రెవెన్యూ పంచాయతీ అధికారులకు తెలియచేసి సర్వే చేపట్టి అక్రమ కట్టడాలను తొలగిస్తామని ఎస్ఐ పేర్కొన్నారు.

## కక్షపూరిత చర్యలు మానుకోవాలి బిజెపి అధ్యక్షులు

మధుసూదన్ రెడ్డి తోటను పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

కక్షపూరిత చర్యలు మానుకోవాలని రాజకీయంగ దెబ్బతీయాలని ఉద్దేశంతో చెన్నంపల్లి గ్రామానికి చెందిన మధుసూదన్‌రెడ్డి తోటకు వేసిన కంచె ను, పోల్స్‌ను దుండగులు ధ్వంసంచేయడం సరైయిందికాదని, బిజెపి మం డల అధ్యక్షులు చంద్రమోహన్‌రెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి అన్నారు.బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకుడుమధుసూదన్‌రెడ్డి తోటను పరిశీలించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ ఈ మద్యకాలంలో చెన్నంపల్లి గ్రామంలో మధుసూదన్‌రెడ్డి తోపాటు 30 కుటుంబాలు బిజెపి పార్టీలోకి చేరిన విషయం తెలిసిందే వాటిని జీర్ణించుకోలేక రాజకీయంగ ఎదుక్కొనే ధైర్యంలేక కొందరు అధికారుల అండతో పంటపోలాకు ఉపయోగపడే పైపులు,తోటలకు ఉన్న కంచెను,సిమెం ట్ పోల్స్‌ను ధ్వంసంచేసి వారికి నష్టం కలిగించడం సరైయింది కాదన్నారు. పోలీసులు దుండగులను గుర్తించి వారి పై చట్టపరమైనయి చర్యలుతీసు కోవాలన్నారు.బాదితులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందన్నారు. వారితో పాటు ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే శివశంకర్, యువ మోర్చ నాయకులు గంగాధర్,లక్ష్మణ్,ఓబిరెడ్డి,కొండారెడ్డి తోపాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో నేతలు బిజీ బిజీ

వివాహ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ ప్రముఖులు

అనంతపురం, ఫిబ్రవరి 16, (ప్రభాతవార్త బ్యూరో)

అనంతపురం నగరం లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో వివిధ రాజకీయ పార్టీలు నేతలు పాల్గొని బిజీబిజీగా గడిపారు.. తపోవనం సర్కిల్ ఒక ఫంక్షన్ హాల్లో ఆదివారం సీనియర్ పాత్రికేయుడు మహమ్మద్ రసూల్ కుమార్తె వివాహ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, వై.విశ్వేశ్వర్‌రెడ్డి, అనంతపురం డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, వైసిపి జిల్లా నాయకులు నదీమ్ అహ్మద్, టిడిపి నేత జయరామ నాయుడు తదితరులు పాల్గొని నూతన వధువులను ఆశీర్వదించారు..వివిధ రాజకీయ పార్టీలు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు రాజావత్‌నారాయణనాయక్‌కు డాక్టరేట్

రాజావత్ నారాయణ నాయక్

శింగనమల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు, రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఆర్ఇఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రాజావత్ నారాయణ నాయక్‌కు యోగి వేమన యూనివర్సిటీ (వైవియు) నుంచి మ్యాథమేటిక్స్‌లో డాక్టరేట్ ప్రధానం చేశారు. డాక్టర్ సునీత పర్యవేక్షణలో ఆప్టైడ్ మ్యాథమేటిక్స్‌లో సిగ్నఫికెన్స్ థర్మల్ రేడియేషన్ ఆఫ్ డిఫరెంట్ హైబ్రిడ్ నానో ఫ్లూయిడ్ ఫోస్ ఓవర్ ఏ స్ట్రిచ్చింగ్ సీట్ అండర్ వేరియస్ బైండ్రి కండిషన్స్ అనే అంశంపై చేసిన పరిశోధనకు ఆయనకు డాక్టరేట్‌ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ప్రొఫెసర్ కె.ఎస్.వి.కృష్ణారావు ప్రకటించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బాణా నాగేశ్వర్‌రెడ్డి

వధూవరులతో బాణా నాగేశ్వర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని శ్రీసత్యనారాయణస్వామి కల్యాణ మండపం, పట్టణ శివారులోని బొజ్జయ్య కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన వివాహాలకు మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన నూతన వధూవరు లను ఆశీర్వదించారు.

## విద్యార్థులకు నైతిక విలువలను నేర్పించాలి - మౌలానా సులేమాన్

మాట్లాడుతున్న మౌలానా సులేమాన్

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

నేటి సమాజంలో ర్యాంకులు, మార్కులు ఎంత ముఖ్యమో నైతిక విలు వలు కూడా అంతే ముఖ్యమని విద్యార్థుల్లో స్పృహని నింపి వారిలో ఆత్మవవి శ్వాసంను పెంపొందించాలని తమిళనాడుకు చెందిన మౌలానా సులేమాన్ సాహెబ్ తెలిపారు. ఆదివారం ఉదయం అనంతపురం ప్రధాన కేంద్రంలోని తాడిపత్రి రోడ్డు వైపునున్న ఎన్టీఆర్ మార్గ్ వద్ద ముస్లిం మైనార్టీ విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వసీలా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభోత్స వ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తమిళనాడు రాష్ట్రం ఆంబూరు ప్రాంతానికి చెందిన మౌలానా సులేమాన్ సాహెబ్, ప్రత్యేక ఆహ్వానితులుగా ముఫ్తీ సలావుద్దీన్, ముక్తిహిలాల్ మౌలిక్, మౌలానా మూస్తాక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మౌలానా మాట్లాడుతూ.. సేవా దృక్పథంతోనేటి కాలానికి అనుగుణంగా గుణాత్మకమైన విద్యను అందించే విధంగా పాఠశాల యాజమాన్యం కృషి చేయడం ఎంతో అభినందనీ యమై ందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కార్య వర్గ సభ్యులు అస్లం, తాజ్, షాహుల్, మహ్మద్ అస్లంరజాక్, ర ఇయాజ్, హిదాయతుల్లా ముస్లిం మత పెద్దలు, పుర ప్రముఖులు మహిళలు, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ఆధ్యాత్మిక ప్రసంగాలు ఖురాన్ పఠనం ప్రపంచ శాంతి కొరకు ప్రత్యేకదువా ప్రార్థనలు జరిగాయి.

## యాడికిలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు

శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

యాడికి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీకృష్ణ దేవరాయలు జయంతి వేడుకల ను ఆదివారం బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘం సభ్యులు మాట్లాడుతూ ఒకవైపు రాజ్య విస్తరణ చేస్తూ, మరోవైపు ప్రజలను కన్నబిడ్డల వలె పరిపాలించిన విధానం, అష్ట దిగ్గజాలను తన కొలువులో చేరదీసిన సాహితీవేత్త అని కొనియాడారు. దేశ భాషలందు తెలుగు లెస్స అని పలికిన చక్రవర్తి, 21 సంవత్సరాల పాటు విజయనగర సామ్రాజ్యాన్ని దిగ్విజయంగా పాలించిన చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు అని పలువురు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన సేవలను స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలని వారు కోరారు.

## ఆర్గానిక్ ఉత్పత్తులు ఆరోగ్యానికి రక్షణ

సంతలో విక్రయిస్తున్న ఆర్గానిక్ ఉత్పత్తులు

అమడగూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఆర్గానిక్ ఉత్పత్తులు ఆరోగ్యానికి రక్షణ అని ఆదర్శ రైతు ఉత్పత్తిదారుల సంఘం వా సన్ సంస్థ సిబ్బంది పేర్కొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆదివారం అమడగూరు మండల కేంద్రంలోని సంతలో ఆర్గానిక్ ఉత్పత్తులైన కూరగా యాలు, చిరుధాన్యాలు అయిన సామలు, కొర్రలు, అండుకొర్రలు, తదితర వాటిని విక్రయించడం జరుగుతుందన్నారు. ఏమాత్రం రసాయన పురుగు మందులు వాడకుండా సాంప్రదాయపద్ధతిలో దిబ్బఎరువు, జీవామృతం, పంచగవ్య లాంటి వివిధ రకాల కశాయాలతో పండించిన ఉత్పత్తులు అధిక స్థాయిలో పోషకాలు వుంటా యన్నారు. సేంద్రీయ పద్ధతుల్లో పండించిన కూరగాయాలు, ధాన్యాలను రైతుల నుండి సేకరించి ప్రజలకు తక్కువ ధరకు అందిస్తున్నామన్నారు. ప్రజలు ఆర్గానిక్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తూ తమ ఆరోగ్యానికి రక్షణ కల్పించుకోవాలని వారు తెలియచేశారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు

శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలో ఆదివా రం శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను శ్రీకృష్ణదే వరాయలు కళ్యాణ మండపం బలిజ సంఘ మాసూలు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీకృష్ణదే వరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు. ప్రతి ఒక్కరూ శ్రీకృ ష్ణదేవ రాయలు అడుగుజా డల్లో నడవాలని వారు పిలు పునిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గోకుల్ లాడ్జ్ మాధవ, చిక్యాల సుబ్రమణ్యం, మంచాల సుబ్రమణ్యం, పగడాల రామకృష్ణ, బలిజ కులస్తులు పాల్గొన్నారు.

## పాత క్లస్టర్ కాంప్లెక్స్ విధానాన్ని కొనసాగించాలి - ఏపిటిఎఫ్

యాడికి, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

నూతన క్లస్టర్ విధానం ఉపాధ్యాయులను గందరగోళానికి గురిచేస్తోందని ఈ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆదివారం ఏపిటిఎఫ్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం పనివేళలు మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం 5 గంటల వరకు అని అధికారులు ప్రకటించి 5.30 వరకు అటెండెన్స్ పడకుండా లాక్ చేయడం ఎంత వరకు భావ్యమో తెలపాలన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏపిటిఎఫ్ రా

04ATP16_04ATP16.qxd 16-02-2025 PM 11:18 Page 1



# రైతు సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం..

## పది ఏకరాలున్న రైతులకు సబ్సీడి డ్రిప్ అమలు..? సీఎం వద్ద ప్రతిపాదిస్తామన్న ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త:

వర్షాభావం, దుర్భిక్షంతో తల్లడిల్లిపోతున్న అనంతపురం జిల్లా రైతాంగాన్ని ఆదుకోవడానికి పది ఎకరాల వరకు సబ్సీడి డ్రిప్ పరికరాలు అందించేలా సీఎం చంద్రబాబు వద్ద ప్రతిపాదిస్తామని ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కరువు రైతు కన్నీటి కష్టాలు తెలిసిన రైతు భాంధవుడిగా, ఆర్థిక దుస్థితిపై అవగాహన కలిగిన ఓ మానవతావాధిగా తమ ప్రతిపాదనకు తప్పక ఆయన అంగీకరిస్తారనే ఆశాభావం వ్యక్తపరించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం నియోజకవర్గంలోని రైతులకు సబ్సీడిపై డ్రిప్ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన లాంచనంగా ప్రారంబించారు. ఏపీఎంఐపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది నుండి అర్హులైన రైతులందరికి సబ్సీడి డ్రిప్ పరికరాలు అందజేస్తామన్నారు. అనం తపురం జిల్లా కరువు నేపథ్యంలో 90శాతం సబ్సీడిపై డ్రిప్ అమలుకు ప్రయత్నిస్తామన్నారు. తీవ్రమైన ఒడిదుకుల మధ్య సాగుతున్న వ్యవసాయ రంగాన్ని గాడిన పెట్టడానికి వాజపేయి ప్రభుత్వం 1999-2004మధ్య ఓ టాస్క్ ఫోర్స్ కమిటి ఏర్పాటు చేసిందని వివరిం చారు. దేశంలో నదీ జలాల వినియోగం, ఆయకట్టు, సాగు విస్తీరణంపై సుదీర్ఘమైన శాస్త్రీయ పరిశీలన అధ్యాయనం జరిగిందన్నారు. సూక్ష్మసాగునీటి వాడక ంపై దృష్టి పెట్టగలిగితే సాగు విస్తీరణం పెరుగుతుందనే చంద్రబాబు నాయకత్వంలోని కమిటి సిఫార్సు చేసిందన్నారు. దాంతో ఆంధ్రప్రదేశ్‌తో పాటు దేశం లోని మిగిలిన ప్రాంతాల్లోను సబ్సీడిపై సూక్ష్మసాగునీటి పరికరాల పంపిణీకి శ్రీకారం పడిందన్నారు. ఆవిధంగా డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాల వినియోగంతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మాక మార్పునకు చంద్రబాబు ప్రభుత్వం నాంధి ఫలికిందని వివరించారు. 2003లో సబ్సీడిపై పరికరాల పంపిణీ చేపట్టగా 2014-2019టిడిపి పాలనలో అనంతపురం జిల్లాలోని అత్యధికంగా దాదాపు 80వేల మంది రైతులకు చెందిన దాదాపఱు 2లక్షల ఎకరాల్లో సబ్సీడి సూక్ష్మసాగునీటి పరికరాలు అమర్చడం జరిగిందన్నారు. తరువాత వైకాపా ప్రభుత్వం రైతులకు మొండిచేయి చూపిందని ఆరోపించారు. రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్న చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడంతో రైతాంగానికి తిరిగి మంచి రోజులు వచ్చాయన్నారు. అనంతపురం జిల్లా రైతు స్థితిగతులపై సంపూర్ణ అవగాహన, స్పష్టత ఆయనకు ఉన్నాయ న్నారు. ఏ విధంగా సాయం చేస్తే వారికి మేలు జరుగుతుందో ఆయనకు తెలుసన్నారు. సాంకేతిక సమస్యలతో బీమా అందని రైతాంగానికి పంట నష్ట పరిహారం రూపంలో ప్రభుత్వం ద్వారా సాయం చేయవచ్చని ఆలోచించారన్నారు. 2016లో బీమా ద్వారా రైతులకు తగిన సాయం అందించలేదని బావించి పంటనష్ట పరిహారం కూడా జోడించి రైతులను ఆదుకొన్నారన్నారు. రైతుల ఆశలకు అనుగుణంగా చంద్ర బాబు నాయకత్వంలోని ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన వారికోసం తాము కూడా అంతే బాధ్యతతో పనిచేస్తా మని భరోసా ఇచ్చారు. ఎంతో విశ్వాసంతో తమను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకొన్నందుకు జిల్లా రైతుల కోసం అందరూ ఎమ్మెల్యేలు కలిసికట్టుగా సీఎం వద్దకు 10ఎకరాల వరకు సబ్సీడి, డ్రిప్ అమలు అంశాలను ప్రతిపాది స్తామన్నారు. చంద్రబాబు ఆశీస్సులతో డిప్యూటి చీఫ్ మినిస్టర్ పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు అచ్చంనాయుడు, పయ్యావుల కేశవ్ సహాయ సహకారాలతో వచ్చే బడ్జెట్‌లో తప్పక ఆమోదం లబిస్తుందని ఆశా బావం వ్యక్తపరించారు. అలాగే వెనుకబడ్డ ప్రాంతంలో 90 శాతం సబ్సీడి అమలు అయ్యేలా ప్రశభుత్వంతో చర్చిస్తామ న్నారు. అందరి సహకారంతో రాబోవు రోజుల్లో జిల్లా రైతాం గానికి మరింత మేలు జరుగుతుందనే విశ్వాసం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలలో ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు ఉమామహేశ్వరమ్మ, ఏపిఎం ఐపీ సహాయ సంచాలకులు ఫిరోజ్‌ఖాన్, వ్యవ సాయ అనుబంధ, ఉద్యానవన సిబ్బంది, మండల పార్టీ అధ్యక్షులు కురుబ హనుమంతు, లాలేప్ప, కురుబ గిరిమల్లప్ప, కాలవ సన్నన్న, సర్పంచులు నాగరాజు, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సబ్సీడి డ్రిప్ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

# చరిత్రలో ఎటు చూసినా..రాయల్ ఘన కీర్తే

## - రాజసం ఉట్టిపడేలా గోరంట్లలో రాయల్ జయంతి వేడుకలు - గోరంట్లలో మండల బలిజ సంఘం ఆధ్వర్యంలో 555వ రాయల్ జయంతి వేడుకలు - వందలాది వాహనాలతో భారీ ర్యాలీ..ప్రముఖులకు సన్మానాలు, రాయల్ కీర్తి గురించి ప్రసంగాలు

సమావేశంలో సంఘీభావం తెలుపుతున్న బలిజలు

పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జర్నలిస్టు ఈశ్వర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

గోరంట్ల, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయల పాలనలో జరిగిన శాశ్వత అభివృద్ధి పనుల గురించి చరిత్ర పుటల్లో చిరస్థాయిగా లిఖించారని ఎటు చూసినా ఆయన ఘనకీర్తి గురించి వివరించారని గోరంట్ల మండల బలిజ సంఘం నాయకులు కొనియాడారు. గోరంట్ల పట్టణంలో ఆదివారం శ్రీకృష్ణదేవరాయలు 555వ జయంతి కార్యక్రమాన్ని మండల బలిజ సంఘం ఆధ్వర్యంలో అంగర ంగవైభవంగా నిర్వహించారు. గోరంట్ల పట్టణంలోని కదిరి రోడ్డులో వున్న రాజేష్ పెట్రోల్ బంకు వద్ద నండి విజయనగరం కాలనీలోని శ్రీకృష్ణదేవ రాయలు విగ్రహం వరకు భారీ ఎత్తున వందలాది వాహనాలతో ర్యాలీ నిర్వ హించారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం లో శ్రీకృష్ణదేవరాయలు ఘనకీర్తి గురించి సంఘం పెద్దలు, వక్తలు కొనియా డారు. అనంతరం సంఘం ప్రముఖులను, పాత్రికేయులను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు.

**సంఘ ప్రముఖులకు సన్మానాలు :** గోరంట్ల మండల బలిజ సంఘం ప్రముఖులకు సమావేశ ంలో సన్మాన కార్యక్ర మా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవితేజ ఆయన తండ్రి రామ య్య, డాక్టర్ రామయ్య, కళాకారుడు జయరాం, పులేరు సోమశేఖర్, సర్పం చు నరసింహమూర్తిలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

**పాత్రికేయులకు సన్మానం :** శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలను సంఘం సీనియర్ పాత్రికేయులు, చరిత్ర పరిశోధకులు మైనాస్వామి, సీనియర్ జర్నలిస్టు ఆంధ్రజ్యోతి సురేంద్రనాథ్, వార్త నియోజకవర్గం స్టాఫ్ రిపోర్టర్ బీరే ఈశ్వరయ్య, ప్రజాశక్తి పూల వెంకటేష్, ప్రజాశక్తి మహేష్, మాస్ టివి నందిని, జనసేన న్యూస్ మహేష్‌లతో పాటు తోటి పాత్రికే యులు జనం న్యూస్ ఫకృద్దీన్, అంబే వెంకటేష్, తదితరులను సంఘం ప్రముఖులు శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు.

**వచ్చే ఏడాదికి కాపు భవన్ నిర్మించి విగ్రహప్రతిష్ఠ చేసి తీరుతాం :** ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ వచ్చే ఏడాది జయంతి నాటికి పట్టణంలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటుతో పాటు కమ్యూనిటీ భవన నిర్మాణానికి స్థల సేకరణ, కాపు భవన్ నిర్మాణ పనులు సైతం పూర్తి చేసి ఆ వేడుకలు అక్కడే నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మైనాస్వామి, పులేరు సోమశేఖర్, గాజుల వేణుగోపాల్, జౌళి లక్ష్మినారాయణ, ఫోటో స్టూడియో హరి, భక్తవత్సలం, డాక్టర్ రవితేజ, డాక్టర్ రామయ్య, వేణు, నాగరాణి, జయప్రకాష్, నరేంద్రరాయల్, కమలాకర్, గుంటిపల్లి నగేష్, కిషోర్‌రాయల్, సర్పంచు నరసింహమూర్తి, దిగువపల్లి శ్రీనివాసులు, గంగంపల్లి రుద్రప్రకాష్, పసుపులేటి శ్రీనివాసులు, గాజుల వేణుగోపాల్, చంద్రశేఖర్, సప్లయర్స్ మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# నోటీసులిచ్చి చేతులు దులుపుకున్నారు..!

## - 5 నెలలు కావస్తున్నా అక్రమార్కుల నుండి పైసా వసూళు చేయని దైన్యం - అక్టోబర్ 22న జరిగిన ప్రజా వేదికలో రూ.9.29లక్షలు రికవరీకు ఆదేశం - అణాపైసలతో సహా రికవరీ చేస్తామంటూనే కాలయాపన చేస్తున్న డ్వామా - అధికారుల తీరుతో అభాసుపాలవుతున్న సామాజిక తనిఖీ, ప్రజా వేదిక - జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని కోరుతున్న వ్యవసాయ కార్మిక సంఘాలు

ఉరవకొండ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఉపాధిహామీలో అ క్రమాలకు పాల్పడిన వారి నుండి సొమ్ము రికవరీ చేయడంలో డ్వామా (జిల్లా నీటి యాజమాన్య సంస్థ) అధికారులు వ్యవహరి స్తున్న ఉదాశీన వైఖరి విమర్శలకు తావిస్తోంది. పేద కూలీల కడుపుకొట్టి చేయని పనులు చేసినట్లు మస్టర్లు వేసుకొని, బోగస్ జాబ్ కార్డులు, నకిలీ కూలీలను సృష్టించి లక్షలకు లక్షలు దోచుకున్నా అక్రమార్కులపై చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా, దిగమింగిన సొమ్మును రికవరీ చేయకుండా కేవలం నోటీసులతో సరిపెట్టుకొంటుండటం అనుమానాలకు తావిస్తోంది. అధికారులు వ్యవహరిస్తున్న తీరు అక్రమార్కులకు మరింత ఊతమిచ్చేలా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. ఇలా అయితే సామాజిక తనిఖీకు, ఓపెన్ ఫోరంకు ఏం విలువ ఉంటుందని ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని వ్యవసాయ కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

**వివరాల్లోకి వెళితే...**వలసలను నివారించి కూలీలకు వారి స్వగ్రామాల్లోనే ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పదజకంను ప్రారంభించి చట్టాన్ని సైతం తీసుకొచ్చిన విషయం తెలిసిందే. పనులు పారదర్శకంగా జరగాలని, ఎక్కడైనా అక్రమాలు జరిగితే వాటిని వెలికితీసి నిధులు స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకునేలా చూడలన్న ఉద్దేశంతో ఏడాదికొక్కసారి సామాజిక తనిఖీలు నిర్వహిస్తూ ఓపెన్ ఫోరంలో అక్రమాలను బయట పెడుతున్నారు. ఈ క్రమంలోనే ఉరవకొండ మండలంలో 18 గ్రామ పంచాయతీల పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను జరిగిన 9,15,44,366 రూపాయల విలువైన పనులపై గత ఏడాది అక్టోబర్‌లో సామాజిక తనిఖీ బృందాలు క్షేత్రస్థాయికి వెళ్లి తనిఖీలు నిర్వహించి 22వ తేదీన నిర్వహించిన ఓపెన్ ఫోరం నిర్వహించి 78,66,935 రూపాయలు నిధులు దుర్వినియోగం అయినట్లు ఆధారాలతో బయటపెట్టింది. అయితే ఓపెన్ ఫోరంకు హాజరైన డ్వామా జిల్లా, విజిలెన్స్ అధికారులు సామాజిక తనిఖీ బృందాలు బయట పెట్టిన అవినీతి అక్రమాలను పరిశీలించి దుర్వినియోగమైన 78,66,935 రూపాయల్లో 62,11,720 రూపాయలను డ్రాప్ చేసి కేవలం 9,29,014 రూపాయల ను మాత్రమే రికవరీకు ఆదేశించి, కేవలం 1,73,500 రూపాయలను ఫైన్ వేసింది. అయితే ఓపెన్ ఫోరం జరిగి 5 నెలరోజులు పూర్తి అయినా ఇప్పటివరకు అక్రమాలకు పాల్పడిన వారి నుండి ఒక్క పైసా కూడా రికవరీ చేయక పోగా ఏఒక్కరిపైనా శాఖాపరమైన చర్యలు తీసుకోకపోవడం విమర్శ లకు తావిస్తోంది. అధికారులు, క్షేత్ర సిబ్బందిదో కుమ్మక్కై పనికి రాని, జాబ్ కార్డులు కూడా లేని బోగస్ కూలీలను సృష్టించి మస్టర్లువేసి, చేయని పనులను చేసినట్లు ఎం బుక్‌లు రికార్డులు చేసి అడిగేవారు లేరన్నట్టు లక్షలాది రూపాయలను అప్పన్నంగా దోచేసినా, ఉళ్లల్లోలేని ఎక్కడో కర్నాటక రాష్ట్రంలో ఉన్న సాఫ్ట్‌వేర్ ఇంజ నీర్లు, డాక్టర్లు, ఫైనాన్షియర్లు, వయో వృద్ధులు కూ డా కూలిపని చేసినట్లు రికార్డులు సృష్టించినా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. శాఖల వారిగా నోటీసులిచ్చినట్లు మాత్రమే ఉపాధిహామీ అధికా రులు చెబుతున్నారుతప్ప రికవరీల గూర్చి పట్టించు కోకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇక్కడి అధికారుల తీరుపై డ్వా మా జిల్లా అధికారులు సైతం ఇదేమని ప్రశ్నించకుండా వారికి వంతు పాడేలా వ్యవహ రిస్తున్నారని పలువు రు విమర్శిస్తున్నారు. పక్క మండలం విడపన కల్లులో జరిగిన ఉపాధి అక్రమాలపై డ్వామా అధికా రులు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు సైతం చేయగా ఇక్కడ అక్రమార్కులను కాపాడటం అటుంచితే రికవరీల ఊసే లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. డ్వామా అధికారులు అక్రమార్కుల నుండి దిగమింగిన సొమ్ము రికవరీ చేసి చట్టపరంగా చర్యలు తీసుకునేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని వ్యవసాయ కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

ఉరవకొండలోని ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం

# కమిషన్ల కోసం రాప్తాడును శాశ్వత ఎడారిగా మారుస్తారా

## - పాదయాత్ర చేసి ప్రజల్లోకి మీ అవినీతిని తీసుకెళ్తాం - లైనింగ్ పనులను ఆపకుంటే విధ్వంసాలకు కూడా వెనుకాడం - తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం సిటీ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కమిషన్లకు ఆశ పడి హంద్రీనీవా లైనింగ్ పనులకు మద్దతు ఇస్తూ రాప్తాడు నియోజక వర్గాన్ని శాశ్వతంగా ఎడారిగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు చేపట్టడం వల్ల రాప్తాడు నియోజకవర్గం పరిధిలో 20 కిలోమీటర్ల మేర భూ గర్భజలాలు అడుగంటి, పచ్చటి పొలాలు బీడుగా మారి రైతులు వలసలు పోవడమే కాకుండా ఫ్యాక్షనిస్టులను ఆశ్రయిస్తే మళ్లీ ఫ్యాక్షన్ మొదలయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పటికే లైనింగ్ పనులు ఆపాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని విమర్శించారు. హంద్రీనీవా లైనింగ్ పనులతో రైతులకు జరిగే నష్టాన్ని వివరించేందుకు పాదయాత్ర చేసేందుకు సిద్ధమైతే పోలీసు యంత్రాంగం అనుమతులు ఇవ్వ డం లేదన్నారు. హైకోర్టు ద్వారా అనుమతి పొంది రాప్తాడు నియోజకవర్గం లో సభను నిర్వహించడంతోపాటు ఆత్మకూరు మండలం సింగంపల్లి నుంచి రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా పాదయాత్ర చేసి, ప్రజలలో పరిటాల కుటుంబ అవినీతిని ఎండగడతామన్నారు. టిడిపి నేతలకు చిత్తశుద్ధి ఉంటే పిల్ల కాలువలను పూర్తి చేసి హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి అన్ని చెరువులకు నీరు ఇచ్చిన తర్వాత లైనింగ్ పనులను చేపట్టాలన్నారు. ఇప్ప టికైనా టెండర్లు రద్దు చేయకపోతే విధ్వంసాలను చవి చూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. సమావేశంలో యువజన విభాగం సత్యసాయి జిల్లా అధ్యక్షులు గంగుల సుధీర్‌రెడ్డితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

# 47రోజుల్లోనే 23వేల ఓట్ల మెజార్టీతో నిన్ను ఓడించా

## - మాజీ ఎమ్మెల్యే అనంత, మేయర్ వసీంకు ఎమ్మెల్యే దగ్గుపాటి కౌంటర్ - అనంతపురంలో వైసిపికి మరో బిగ్ షాక్ - 22వ డివిజన్‌కు చెందిన కట్టుబడి బాబాజీ 500 మందితో పార్టీలో చేరిక - జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో చేరిక - వైసీపీ మైనార్టీలను పూర్తిగా విస్మరించిందన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

నియోజకవర్గంలోకి వచ్చిన 47 రోజుల్లోనే 23 వేల ఓట్ల మెజార్టీతో మిమ్మల్ని ఓడించానని అయినా మీ తీరులో మార్పు రాలేదంటూ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ వసీంకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కౌంటర్ ఇచ్చారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైసిపికి మరోబిగ్‌షాక్ తగిలింది. 22వ డివిజన్‌కు చెందిన మైనార్టీ నాయకుడు కట్టుబడి బాబాజీ 500 మందితో తెలుగుదేశం పార్టీలో చేరారు. నగరంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్య క్షులు వెంకట శివుడు యాదవ్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో కట్టుబడి బాలాజీ, అడ్వకేట్ ఇషాక్‌లతోపాటు 500 మంది వైఎస్ ఆర్‌సిపి నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కందువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మ ఆట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి, మంత్రి నారా లోకేష్ కార్యకర్తలకు ఇస్తున్న ప్రాధాన్యత చూసి తెలుగుదేశం పార్టీలోకి చాలా మంది వస్తున్నార్దన్నారు. కోటి సభ్యత్వాలతో మంత్రి లోకేష్ దేశంలోనే ఒక రికార్డు సృష్టించారన్నారు. తనకి మైనార్టీ సోదరులు అంటే ప్రత్యేకమైన అబి మానం అని ఇప్పటికే ఎంతో మంది మైనార్టీలు తన వెంట రావడం సంతోషంగా ఉందన్నారు. అనంతపురం నగరంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చేస్తున్న అభివృద్ధి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లు కార్యకర్తల సంక్షేమం కోసం చేస్తున్న అభివృద్ధి చూసి తాను టిడిపిలోకి చేరుతున్నట్లు కట్టుబడి బాలాజీ తెలిపారు. టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు రమేష్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ జిరాయతి మొద్దీన్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కొనంకి గంగారామ్, కార్పోరేటర్ జనబలం బాబజా ఫకృ ద్దీన్; చంద్రదండు రాష్ట్ర అధ్యక్షులు ప్రకాష్‌నా యుడు, మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి జెఎం బాషా క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, డిస్కోబాబు, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మినరసి ంహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పిఎల్ఎన్ మూర్తి, రజక కార్పోరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్‌నాయక్, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, టిడిపి నాయకులు గోపాల్‌గౌడ్,జోగి రాజేంద్ర, శ్రీధర్ రాయల్, చేపల హరి, వేలూరు మారుతి నాయుడు, మధుసూధన్‌గౌడ్, సద్దల చెన్న ప్ప, వెంకటేశ్వరరెడ్డి, నెట్టెం బాలకృష్ణ, మహిళా నాయకురాలు జైనుబ్బి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# గంగమ్మ తల్లి సల్లంగా చూడమ్మ...!

## - వైభవంగా ఏటి గంగమ్మతల్లి తిరునాళ్ళు - జన సంద్రమైన పెన్నానదీ పరివాహక ప్రాంతం - పుణ్యస్నానాలు ఆచరించి పూజలు జరిపిన భక్తులు - అక్కడే కోళ్లు, పొట్టేళ్లుకోసి వండుకొని వనభోజనాలు

పెన్నానదీ పరివాహక ప్రాంతంలో భక్తుల సందడి

ప్రత్యేకాలంరణలో గంగమ్మతల్లి మూల విరాట్

అశ్వర్థనారాయణస్వామిను దర్శించుకొంటున్న భక్తులు

అన్నదానం నిర్వహి స్తున్న దాత ఆకుకూర నాగరాజు దంపతులు

ఉరవకొండ, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయానికి సమీపంలోగల అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలోని భారీ వంతెన క్రింద ప్రవహించే పెన్నానది పరివాహక ప్రాంతంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం బహుళ పాడ్యమి మాఘమాస 3వ ఆదివారం ఏటి గంగమ్మ తల్లి తిరునాళ్ళు వైభవంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు సునీత, చెన్నయ్యనాయుడు దంపతుల ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పెన్నహో బిళం ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు పర్యవేక్షణలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని అశ్వర్థనారాయణ కట్టవద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుమునుపు పెన్నా నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు గంగమ్మతల్లికి మొక్కులు తీర్చుకున్నారు. అన్ని నదుల్లోకెల్లా పెన్నా నది ఎంతో పవిత్రమైనదని, మాఘ మాసంలో ఈనదిలో పుష్కరుడు వుంటాడన్న నమ్మకంతో ఇక్కడ స్నానాలు చేసి మొక్కులు తీర్చుకోవడం అనాధిగా వస్తోంది. కాగా వివిధ ప్రాంతాల నుండి తిరునాళ్ళకు తరలివచ్చిన భక్తులు నది ఒడ్డున గొర్రెలు మేకలు, పొట్టేలు, కోళ్లను కోసి పాత ఐరన్ బిడ్జీ, నూ తన సిమెంట్ బిడ్జీ క్రింద వండుకొని వనభోజనాలు సాగించారు. కోర్కె లు తీరినవారు అమ్మవారికి తలనీలాలు సైతం సమర్పించారు. ఈ ప్రాంతంలో ఆట వస్తువులు, మిఠాయిల దుఖానాలు, చెరుకుగడల విక్రయాల దుకాణాలు వెలియగా కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. గంగమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు పెన్నహో బిళానికి చేరుకొని లక్ష్మినరసిం హస్వామి, ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయా లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా గత ఏడాదితో పోల్చితే ఈ యేడాది వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పాలి. కాగా ఉరవకొండ పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకుకూరల నాగరాజు, వార్డు సభ్యురాలు వనజ దంపతుల ఆధ్వర్యంలో తిరునాళ్లలో భక్తులకు ఉదయం ఫలహారం, మధ్యాన్నం అన్నదానం నిర్వహించారు. తిరునాళ్ళలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉరవకొండ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# భక్తజనసందోహం..హరిహరుల క్షేత్రం

పెద్దపప్పూరు, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన హరిహరుల నిలయమైన అశ్వత్థక్షేత్రం భక్తజనసందోహంతో పోటెత్తింది. మాఘ మాసం మూడవ ఆదివారం తిరుణాల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీఅశ్వత్థ నారాయణ స్వామి, శ్రీచక్రభీమ లింగేశ్వర స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా ఆలయం సమీపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్నానఘట్టాలతో పాటు పెన్నా నదిలో మాఘస్నా నాలు ఆచరించి పలువురు భక్తులు ఆలయం ఆవరణ లో నైవేద్యం వండి స్వామివారికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు, చలువ పందిళ్లు, ప్రత్యేక తాగునీటి వసతి ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ఇఒ సుబ్ర మణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్, కాశీ, నిర్వాహకులు చంద్రమో హన్‌రెడ్డి, వెన్నపూస మల్లికార్జునరెడ్డి, వాసు, శ్రీనివాస్‌రెడ్డి, రామాం జుల్‌రె డ్డి, తదితరులు ఏర్పా ట్లను పర్యవేక్షించారు.

శ్రీఅశ్వత్థ నారాయ ణస్వామి, శ్రీచక్రభీ మలిం గేశ్వం స్వామిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తాడిపత్రి ఆర్టీసి అధికారులు తిరుణాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపారు. పలువురు స్వచ్ఛంధ సంస్థల వారు భక్తులకు తాగునీరు, అన్న దాన కార్యక్రమాలను విరివిగా చేపట్టారు. ఆలయం ఆవరణలో గాజుల అంగళ్లు, దేవతా మూర్తుల ఫ